క్లుప్తంగా

మెనూ ప్రకారం భోజనం అందించాలి

బూర్గంపాడు: ప్రభుత్వ పాఠశాలల్లో, వసత గృహాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని తహసీల్దార్ ముజాహిద్ అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలికలు)ను బుధవారం తహసీల్దార్‌తో పాటుగా మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర రెడ్డి, ఎంపీడీఓ జమలారెడ్డి, ఎంఈఓ యదు సింహరాజులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, వంటగది, డైనింగ్ హాల్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని కిచెన్ గార్డెన్ ఆకర్షణీయంగా ఉండటంతో హెచ్‌ఎం పద్మను అభినందించారు.

అర్చకుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న అర్చకులు

బూర్గంపాడు: జిల్లా ధూప దీప నైవేద్య అర్చక ఆత్మీయ సమ్మేళనాన్ని సంఘం ఆధ్వర్యంలో బూర్గంపాడుకు సమీపంలోని పాములేరులో బుధవారం ఏర్పాటు చేశారు. సంఘం ఆధ్వర్యంలో అర్చకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృత కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వన సమారాధన కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు అంజనీకుమార్, ఉపాధ్యక్షుడు ఆరుట్ల రాజగోపాలాచార్యులు, ప్రధాన కార్యదర్శి పురాణం కిరణ్‌కుమార్, సుమన్ కుమార్ శర్మ, కోశాధికారి ప్రసాదశాస్త్రి, రాఘవశర్మ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అర్చకులు పాల్గొన్నారు.

అర్హులకే ఇళ్లు ఇవ్వాలి

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ప్రభుత్వం నిబంధనల ప్రకారం అర్హులకు ఇవ్వాలని భద్రాద్రి యోజన అభివృద్ధి ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు గద్దం శ్రీరామ్ డిమాండ్ చేశారు. స్థానిక హరిత హోటల్‌లో పట్టణంలోని డబుల్ బెడ్‌రూమ్ ఆశావాహులతో ఆయన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు గ్రామసభ నిర్వహించి అర్హులైన వారిని గుర్తించి ఇళ్లను కేటాయించాలని కోరారు. నక్క రత్నకుమారి, శాంతకుమార్, శివ, రమేష్, శ్రీనివాస్, వీరమణి, అన్నకుమారి, కల్యాణి, భవాని, వేణు, సాయి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణానికి చెందిన జర్నలిస్టు గుమ్మడపు ప్రసాద్ భార్య శ్రీదేవి అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక చేయూతను అందజేశారు. గత కొంత కాలంగా శ్రీదేవి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ అస్పత్రిలో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న వసుధ ఫౌండేషన్ సభ్యులు రూ.10 వేల ఆర్థిక సహాయంను కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ మధుప్రసాద్, ఫౌండేషన్ సభ్యులు వేగేశ్న శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల ఆన్‌లైన్ పేరుతో వసూళ్లు

దుమ్ముగూడెం: ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ మొదలు పెట్టక ముందే దుమ్ముగూడెం మండలంలో కొంతమంది ఇందిరమ్మ ఇళ్లకు ఆన్‌లైన్ చేయాలంటూ ప్రజల నుంచి రూ.300 వసూళ్లు చేస్తున్నారని బీఎస్పీ మండల ఇన్‌చార్జ్ కొప్పుల నారాయణ బుధవారం ఓ ప్రకటనలో ఆరోపించారు. సదరు వ్యక్తులపై చర్యలు తీసుకుని, సంక్షేమ పథకాల అమలులో మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. తక్షణమే అధికారులు ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు.

చర్యలు తీసుకోవాలి

దుమ్ముగూడెం: బీఎస్పీ నాయకుడు వీసంపల్లి నరసింహారావుపై అసత్య ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బిఎస్పీ మండల నాయకులు కంచర్ల సింహాద్రి బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. భద్రాచలం నియోజకవర్గంలో గత 30 సంవత్సరాలుగా నరసింహారావు పార్టీని విస్తృత పరిచారని అన్నారు. అలాంటి వ్యక్తిపై ఆరోపనలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన పార్టీని కోరారు.

శబరిమలైకు పయనం

గుండాల: 41 దినాలు భక్తి శ్రద్ధలతో దీక్షలు చేపట్టిన అయ్యప్ప భక్తులు బుధవారం ఇరుముడి కట్టుకుని శరణు గీతాలు పాడుకుంటూ.. శబరిమలైకు పయనమయ్యారు. ఆళ్లపల్లి మండలం మర్కోడు గ్రామంలో నటరాజన్ గురుస్వామి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి స్వాములకు ఇరుముడ్లు కట్టగా.. బయలువెళ్లారు. కార్యక్రమంలో మల్లికార్జున, గణేష్, రమేష్, కృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాం

- ప్రభుత్వ పథకాలను చేరువ చేశాం
- విజయోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాయం
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరు



కరకగూడెంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

కరకగూడెం: ప్రజా పాలనతో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ప్రజా పాలన విజయోత్సవ సంబరాల్లో భాగంగా బుధవారం ఆయన మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తొలుత బాణసంచా కాల్చి భారీ ర్యాలీతో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాలకు కోటి రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు తోలెం నాగేశ్వరరావు, పోలేబోయిన శ్రీవాణి, తిరుపతయ్య, వట్టం సమ్మక్క, కుంజ వసంతరావు, మోకాళ్ళ పాపారావు, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగబండి వెంకటేశ్వర్లు, మండల మహిళా అధ్యక్షురాలు చందా వెంకటరత్నమ్మ, మండల నాయకుడు ఎర్ర సురేష్, మండల కార్యదర్శి షేక్ రఫీ సీనియర్ తదితరులు పాల్గొన్నారు.

వాచ్‌టవర్ ప్రారంభం

మణుగూరుటౌన్: అటవీశాఖ ఆధ్వర్యంలో రథంగుట్ట అర్బన్‌పార్క్ వద్ద ఏర్పాటు చేసిన వాచ్ టవర్‌ను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెన్నెల జలపాతానికి పర్యాటకుల తాకిడి పెరుగుతుండడంతో.. అటవీ శాఖ సిబ్బంది పర్యవేక్షించేందుకు వాచ్‌టవర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీఓ సయ్యద్ మక్సూద్, రేంజర్ ఉపేందర్, అటవీ సిబ్బంది ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నవీన్, శివ, రహీం, బాబు, రాజు ఉన్నారు.

నూతన అంబులెన్స్..

పినపాక: మండల పరిధిలోని జానంపేట ప్రభుత్వ వైద్యశాలకు ప్రభుత్వం అంబులెన్స్‌ను మంజూరు చేసింది. నూతన అంబులెన్స్‌ను బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామకష్ణ, తహసీల్దార్ నరేష్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు రామనాథం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం పరుగులు



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అశ్వారావుపేటరూరల్: అశ్వారావుపేట నియోజకవర్గంలో గడిచిన ఏడాది కాలంలో అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించకుండా పరుగులు పెట్టిస్తున్నట్లు స్థానిక జారే ఆదినారాయణ అన్నారు. బుధవారం ప్రజా విజయోత్సవాలు, అభివృద్ధి పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి పలు చోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను నిర్వహించారు. ముందుగా నారంవారిగూడెం కాలనీ, అశ్వారావుపేట, ఊట్లపల్లి, వినాయకపురం, మల్లాయిగూడెం, కావడిగుండ్ల, పెంచికలపాడు, గాండ్లగూడెం, బచ్చువారిగూడెం, గుమ్మడవల్లి, కోయ రంగాపురం, నారాయణపురం, ఆసుపాక, కొత్త మామిళ్లవారిగూడెం, తిరుమలకుంట గ్రామాల్లో రూ.6కోట్ల 80లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అలాగే ఆయా గ్రామాల్లోని 85 మంది లబ్ధిదారులకు రూ.63,84,764 రూపాయాల విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అదే విధంగా రామన్నగూడెం, మల్లాయిగూడెం గ్రామ పంచాయతీల్లో రూ.40లక్ష వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాలను, తిమ్మాపురం గ్రామ సమీపంలో అటవీ శాఖ ద్వారా 50 హెక్టర్లలో నూతన ప్లాంటేషన్ పనులు, కావడిగుండ్లలో ఫారెస్టు బీట్ ఆఫీసర్ క్వార్టర్‌ను ప్రారంభించారు. ఎమ్మెల్యే దత్తత గ్రామమైన చెన్నాపురంలో రూ.కోటి ఆరు లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, డ్రెయినేజీ, తాగునీటి వసతి పనులను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. తర్వాత గుమ్మడవల్లి వద్దగల పెదవాగు ప్రాజెక్టును సందర్శించి, కొద్ది నెలల క్రితమే పూర్తైన రింగ్‌బండ్‌ను పరిశీలించి, ఆయకట్టు రైతులు అధైర్య పడొద్దన్నారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, పీఆర్ డీఈఈ శ్రీధర్, ఫారెస్టు రేంజర్ మురళి, కాంగ్రెస్ నాయకులు తుమ్మా రాంబాబు, జూపల్లి రమేష్‌బాబు, సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్, నండ్రు రమేష్, వేల్పుల సత్యనారాయణ, ఆకుల శ్రీను, బండి చెన్నారెడ్డి, మిండా హరి, సూరనేని ఫణి పాల్గొన్నారు.

ఇరుముడి పూజలో ఎమ్మెల్యే

దమ్మపేట: మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం నిర్వహించిన అయ్యప్పల ఇరుముడి పూజా కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేను కమిటీ చైర్మన్ పసుమర్తి రామభద్రం కోరగా.. సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో గురుస్వామి నరసింహచారి, కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రశంసా పత్రాలు

దమ్మపేట: దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా.. ఉపాధి హామీ పథకం ద్వారా అధిక సంఖ్యలో దివ్యాంగులకు పనిదినాలు కల్పించిన ఫీల్డ్ అసిస్టెంట్లకు, బుధవారం జిల్లా కేంద్రం కొత్తగూడెంలో డీఆర్‌డీఓ విద్యాచందన ప్రశంసా పత్రాలను అందజేశారు. వారిని అభినందించారు. ఈ మేరకు దమ్మపేట మండల పరిధిలోని లింగాలపల్లి, మందలపల్లి గ్రామ పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న సోయం పండు, గొల్లపల్లి వెంకటేశ్వరరావులు డీఆర్‌డీఓ చేతులమీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. మండల ఉపాధి హామీ సిబ్బంది, స్థానిక నాయకులు అభినందనలు తెలిపారు.

కూలర్లు వితరణ

దుమ్ముగూడెం: మండల పరిధిలోని ములకపాడు పీహెచ్‌సీకి రోగుల సౌకర్యార్థం 2 కూలర్లను దుమ్ముగూడెం యువత అందజేశారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పుల్లారెడ్డికి కూలర్లను యువకులు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సుమన్, వెంకటేశ్వరరావు, చంద్రశేఖర్ తెల్లం హరికృష్ణ, రఘు, గొట్టేటి రవి, కారం రమేష్, హస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లోవోల్టేజీ సమస్యకు పరిష్కారం

బూర్గంపాడు: మండలంలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం ఎస్సీ కాలనీలో గత కొంతకాలంగా లో వోల్టేజీ సమస్యతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను విద్యుత్ శాఖ ఏఈ ఉపేందర్‌కు విన్నవించగా.. ఆయన ఆ కాలనీలో కొత్త విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి బుధవారం ప్రారంభించారు. తక్షణమే సమస్యను పరిష్కరించిన ఏఈ ఉపేందర్‌ను స్థానికులు సన్మానించారు. సహకరించిన లైన్‌మెన్ మోదుగు ప్రసాద్, సిబ్బందిని అభినందించారు.

దివంగత సీఎం రోశయ్య వర్ధంతి

సాక్షినెట్‌వర్క్: దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమాలను పలుచోట్ల బుధవారం నిర్వహించారు. రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్, చాంబర్ ఆఫ్ కామర్స్‌కు లు పాల్గొన్నారు.

సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఏఓకు వినతి

అశ్వాపురం: ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన గిరిజనులకు అందే విధంగా చూడాలని సేవాలాల్ సేన ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి సాయిశంతన్ కుమార్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు గుగులోత్ మోహన్ నాయక్, ఇన్‌చార్జ్ లకావత్ బాబునాయక్, గౌతమ్‌నాయక్, సాయికిరణ్ పాల్గొన్నారు.

మందకృష్ణ వ్యాఖ్యలు సరికాదు..

చండ్రుగొండ: మాలలు మనువాదులెలా అవుతారని మాలమహానాడు అశ్వారావుపేట నియోజకవర్గ ఉపాధ్యక్షుడు దాసరి రామారావు ప్రశ్నించారు. సంఘం మండలశాఖ సమావేశం బుధవారం జరిగింది. సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవలకాలంలో మంద కృష్ణమాదిగ మాట్లాడుతున్న తీరు సరికాదన్నారు. మాలమాదిగలు అన్నదమ్ముల్లా ఉంటున్నారని, విడదీసే వ్యాఖ్యలు సమర్థనీయం కాదన్నారు. సంఘం మండల అధ్యక్షుడు బడుగు శంకర్, నాయకులు తలారి నాగరాజు, ఇల్లంగి బాలకృష్ణ, మంగయ్య, నాగబాబు, గణేష్, వంశీ, దాసు పాల్గొన్నారు.

వృద్ధులకు రగ్గుల పంపిణీ



భద్రాచలంటౌన్: దుప్పట్లు పంపిణీ చేస్తున్న మాగంటి ప్రసాద్, రమేష్‌బాబు

ములకలపల్లి: మండల పరిధిలోని రాజీవ్‌నగర్, పుట్టతోగు గ్రామాల చెందిన వృద్ధులకు రగ్గులకు వితననగా అందజేశారు. దాతలు దీప విజయ్ ఆనంద్, అప్రజిత్, ఓం ప్రకాశ్ రగ్గులు అందజేయగా, పాఠశాల అభివృద్ధి కమిటీ సెక్రటరీ జలగం చంద్రశేఖర్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు, హెచ్‌ఎంలు బి.శంకర్, రాజువల్, సోషల్ మీడియా కన్వీనర్ సోయం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని సాయిబాబా వారి మందిరంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో బుధవారం వృద్ధులకు, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రతి ఏడాది చలికాలం ప్రారంభంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల అధినేత మాగంటి సూర్యం జ్ఞాపకార్థం వారి కుమారులు మాగంటి ప్రసాద్, రమేష్ బాబులు దుప్పట్లు అందజేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే

మణుగూరురూరల్: మండల వ్యాప్తంగా మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కుష్ఠు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వేను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. బుధవారం మండలంలోని అశోక్‌నగర్, ఆదర్శనగర్ ప్రాంతాల్లో వైద్యసిబ్బంది నిర్వహిస్తున్న సర్వేను పీహెచ్‌సీ వైద్యుడు నిశాంత్‌రావు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 15వ తేదీ వరకు ఈ సర్వే కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో లెప్రసీ నోడల్ అధికారి రాంప్రసాద్, వైద్యసిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మల్లు నందిని జన్మదిన వేడుకలు

చర్ల: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని జన్మదిన వేడుకలు చర్లలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ సభ్యుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లపు దుర్గాప్రసాద్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల విజయభాస్కర్‌రెడ్డి, సీనియర్ నాయకులు చీమకుర్తి వీరభద్రం, ఇందుల బుచ్చిబాబు, చీమలమర్రి మురళీకృష్ణ, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సోడి చలపతిరావు, మాజీ ఎంపీటీసీ పడకం పద్మ, నాయకులు వెంకటేశ్వరావు, వరప్రసాద్, వెంకట్, సత్తిబాబు, సురేష్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి పంబా ఆరట్టు



అయ్యప్ప స్వామివారికి చక్రస్నానం చేయిస్తున్న అర్చకులు, గురు స్వాములు

భద్రాచలంటౌన్: భద్రాద్రి హరిహర క్షేత్రం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజ కార్యక్రమంలో భాగంగా శబరిమల నియమానుసారం బుధవారం పంబా ఆరట్టు (స్వామి వారికి చక్ర స్నానం) పావన గోదావరి తీరంలో వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో స్వామివారికి అభిషేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.

అనంతరం ఆలయ నంబూద్రి అరుణ్ రామచంద్రన్ నేతృత్వంలో వందల సంఖ్యలో అయ్యప్ప మాల స్వీకరించిన స్వాములు, భక్తులు నడుమ భద్రాద్రి పుర వీధులలో బాణాసంచా కాల్చుతూ.. గోదావరి నదికి చేరుకున్నారు. అక్కడ స్వామి వారికి నది తీరంలో గోదావరి జల అభిషేకాలు, చక్ర స్నానం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యర్రంశెట్టి శ్రీనివాసరావు-నాగలక్ష్మి, నాయుడు రామమోహన్-విజయలక్ష్మి, జనార్దన్-సూర్యకుమారి, కొవ్వూరి సత్యనారాయణ స్వామి-విజయ, కందుల ప్రసాద్ స్వామి-శారద , దీకొండ రాజకుమార్ స్వామి-వెంకటేశ్వరి దంపతుల సహకారంతో వైభవంగా నిర్వహించారు.

డంపింగ్ యార్డు పనుల పరిశీలన



అటవీశాఖ సెక్షన్ అధికారి భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని మనుబోతుల చెరువు సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న డంప్‌యార్డును ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నూతనంగా ఏర్పాటు చేసిన తడిచెత్త, పొడిచెత్తకు సంబంధించిన నూతన యంత్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడతూ.. డంప్‌యార్డు పనులను త్వరగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరావు, రమాకాంత్, శ్రీనివాసరెడ్డి, తిరుపతిరావు, శ్రీనివాస్, వెంకటరెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, భాను, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఫారెస్ట్ సెక్షన్ అధికారి భవనం ప్రారంభం

దుమ్ముగూడెం: మండలంలోని సీతానగరం గ్రామంలో అటవీశాఖ వర్గశాల సెక్షన్ భవనాన్ని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అటవీశాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉంటూ అటవీసంపద అక్రమంగా తరలకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎఫ్‌డీఓ సుజాత, ఎఫ్ఆర్ఓ కమల, ఎంపీడీఓ ఈదయ్య, డీఆర్వో శోభన్‌నాయక్, మాజీ జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, మట్టా శివాజీ, కుంజా శ్రీనివాసరావు, వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో దుస్తులు పంపిణీ

చర్ల: మండలంలోని మామిడిగూడెం, రాళ్లగూడెం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు బుధవారం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు యూనిఫాం అందజేశారు. విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోందని ఈ సందర్భంగా వివరించారు. అనంతరం మామిడిగూడెంలోని ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే.. విద్యార్థుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఈదయ్య, ఐసీడీఎస్ సీడీపీఓ చైతన్య, నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, సీతాపతిరాజు, నానిబాబు, బంగార్రాజు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు గ్రామస్తులు పాల్గొన్నారు.

పొలాలను ముంచిన ‘సీతారామ’ నీరు



తడిచిన గడ్డిని చూపుతున్న రైతులు

చండ్రుగొండ: సీతారామ కాలువకు సంబంధిత అధికారులు గండి పెట్టించడంతో నీళ్ళు పంటపొలాల్లోకి చేరాయి. దీంతో బాధితరైతుల లబోదిబోమంటున్నారు. వివరాలా ఉన్నాయి. మండలంలోని మద్దుకూరు గ్రామశివారులో సీతారామ కాలువలో వర్షాలకు చేరిన నీటిని తొలగించేందుకు సంబంధిత అధికారులు గండి పెట్టించారు. కాలువలోని నీరు సమీపంలోని పంటపొలాల్లోకి చేరాయి. ప్రధానంగా కోతదశలో ఉన్న సుమారు 50 ఎకరాల్లోని వరిపొలాల్లో నీళ్ళు చేరాయి. అదేవిధంగా కోతకోసిన వరి మళ్ళల్లో నీళ్ళు చేరాయి. దీంతో వరిగడ్డి తడిచి ముద్దైంది. సుమారు 25 ఎకరాల్లో గడ్డి తడవడంతో తమ పశువులకు గ్రాసం లేకుండా పోయిందని రైతులు మంచినేని కృష్ణారావు, సూరా కృష్ణ, గుంటూరు చిట్టిబాబు, దుర్గారావు, నల్లమోతు మురళీ, మల్లయ్య, రాజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తమకు పరిహారం అందించాలని డిమాండ్ చేస్తున్నారు.

యూత్ కాంగ్రెస్ నూతన కమిటీల ఎన్నిక



రాష్ట్ర కార్యదర్శి రామారావు



అశ్వారావుపేట మండల అధ్యక్షుడు నాగ కిషోర్

అశ్వారావుపేటరూరల్: తెలంగాణ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో రాష్ట్ర కార్యదర్శిగా అశ్వారావుపేట మండలం అచ్యుతాపురం గ్రామ నివాసి కోదండ వెంకట రామారావు ఎన్నికయ్యారు. ఇతను గతంలో కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం కోఆర్డినేటర్‌గా, తెలంగాణ జేఏసీ ప్రధాన కార్యదర్శిగా పని చేయగా, తాజాగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా అవకాశం దక్కింది. అదే విధంగా యువజన కాంగ్రెస్ అశ్వారావుపేట మండల అధ్యక్షుడిగా మండలంలోని తిరుమలకుంట గ్రామానికి చెందిన మోదుం పరపు నాగ కిషోర్ ఎన్నికయ్యారు. యువజన ఎన్నికల్లో నాగ కిషోర్‌కు అత్యధికంగా 1505 ఓట్ల మెజార్టీ నమోదు కాగా.. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, పార్టీ నాయకులు జూపల్లి రమేష్, కార్యకర్తలు, మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.

పినపాక నియోజకవర్గ అధ్యక్షుడిగా తరుణ్‌రెడ్డి



మణుగూరుటౌన్: పినపాక నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా మణుగూరుకు చెందిన సూరపనేని తరుణ్‌రెడ్డి 520 ఓట్లతో విజయం సాధించారు. ఈ మేరకు ఆయన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిశారు. ఈ సందర్భంగా తరుణ్‌రెడ్డిని ఎమ్మెల్యే సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరు మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్‌గా గెలుపొందిన ఐతనబోయిన సతీష్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చైతన్యనాయుడు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు కొర్సా ఆనంద్, బల్లెం సురేశ్, మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, రహీం, గాండ్ల సురేశ్, సాంబ, యూత్ నాయకులు షణ్ముక్, కరుణ్‌రెడ్డి, కుమార్, రాజేశ్, పెంట్యాల వెంకటేశ్, సాయి తదితరులు ఉన్నారు.

కమ్యూనిజం అజేయం

మణుగూరురూరల్: పేద ప్రజలు ఉన్నంత కాలం వారి గుండెల్లో కమ్యూనిజం బ్రతికే ఉంటుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య అభిప్రాయపడ్డారు. మున్సిపాలిటీ పరిధిలోని గణేష్ బజార్, చేపలమార్కెట్ ఏరియాలలో జరిగిన శాఖసమావేశాల్లో ఆయన మాట్లాడారు. ఈ నెల 26వ తేదీ నుంచి పార్టీ ఆవిర్భావ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం 11మంది సభ్యులతో నూతన గ్రామశాఖ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు తోట రమేష్, జక్కుల రాజబాబు, ఆధర్ల రాములు, దండుగుల బాబు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

మణుగూరురూరల్: నేటి ఆధునిక సమాజంలో సైబర్ నేరాల పట్ల అవగాహన అవసరమని మణుగూరు ఎస్సై మేడ ప్రసాద్ విద్యార్థులకు సూచించారు. మణగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించగా.. ఆయన మాట్లాడారు. సమాజంలో ఈజీ మనీకి అలవాటు పడి ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఎవరైనా మెసేజ్‌ల ద్వారా కానీ, కాల్స్ ద్వారా కానీ వ్యక్తిగత, బ్యాంక్ వివరాలు కోరితే.. స్పందించవద్దని, బ్యాంక్ ఖాతా, ఓటీపీలను ఎవరికీ చెప్పొద్దని సూచించారు. కార్యక్రమంలో మణుగూరు ఎస్సై రంజిత్, సత్యప్రకాష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం

భద్రాచలంటౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం వైపల్యాలతో పాటు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పోరాటాలు నిర్వహిస్తామని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మారావు అన్నారు. పట్టణంలో బుధవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలను అమలు చేసి ఏపీలో కలిపిన 5 పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపాలని, గోదావరి కరకట్ట పటిష్టంగా నిర్మించేందుకు రూ.100 కోట్లు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. సతీష్, నాగబాబు, వెంకన్న, శ్రీనివాస్, నిఖిల్ పాల్గొన్నారు.

కార్మిక సమస్యల పరిష్కారంలో ఏకాభిప్రాయం



ఫిట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై.రాంగోపాల్

మణుగూరుటౌన్: గత నెల 28న జరిగిన మేనేజ్‌మెంట్ 50వ స్ట్రక్చర్ సమావేశంలో సింగరేణి కార్మికుల పలు సమస్యల పరిష్కారానికి యాజమాన్యం ఏకాభిప్రాయానికి వచ్చినట్లు ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై.రాంగోపాల్ తెలిపారు. బుధవారం మణుగూరు ఓసీలో జరిగిన ఫిట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఆ వివరాల ప్రకారం.. మైనింగ్ టెక్నికల్ సూపర్‌వైజర్లకు మెడికల్ అన్‌ఫిట్ అయితే సూటబుల్ ఎంప్లాయిమెంట్ ఇవ్వడానికి అంగీకారం కుదిరింది. అదేవిధంగా డిస్మిస్ అయిన జేఎంఈటీలను అందరినీ తిరిగి తీసుకోవడానికి అంగీకరించారు. మిగతా డిస్మిస్ అయిన వారిని కమిటీ వేసి పరిష్కరిస్తామని అధికారులు హామీనిచ్చారు. ప్రైవేట్ వారితో నడిపిస్తున్న క్యాంటీన్లను కంపెనీ నేడపడానికి అంగీకరించారు. క్వాలిటీ-క్వాంటిటీ పెంచడానికి, కాంట్రాక్ట్ కార్మికులకు కూడా సదుపాయం కల్పించడానికి ఒప్పుకునారన్నారు. ఈపీ ఆపరేటర్లకు ఖాళీలతో నిమిత్తం లేకుండా టైం బాండ్ ప్రమోషన్లు ఇవ్వడానికి అంగీకరించారు. మెరిట్ స్కాలర్‌షిప్‌లను గతంలో 2వేల ర్యాంక్ ఉంటే దానిని 8వేల ర్యాంక్ వరకు ఇవ్వడానికి అంగీకరించారు. ఎస్ఆర్‌పీ ఓసీ, సీఎస్‌పీలను సపరేట్ చేసి ఇన్సెంటీవ్ ఇవ్వడానికి అంగీకరించారు. మొత్తం 13 సమస్యలపై చర్చించడం జరిగిందని, సొంతింటి పెర్క్స్‌పై ఇన్‌కం ట్యాక్స్ అంశాలపై సీఅండ్ఎండీఓ జరిగే సమావేశాల్లో చర్చిస్తామన్నారని వేణుగోపాల్ తెలిపారు. సమావేశంలో నాయకులు మల్లెల రామనర్సయ్య, ఆవుల నాగరాజు, సాయి ప్రకాశ్‌చారి, దాట్ల సందీప్, సుధాకర్, సీ.సుధాకర్, రమేశ్, త్రినాథ్‌కంది శంకర్, వీఆర్ఎం రెడ్డి, పరమేశ్, బిచ్చు, సురేశ్ తదితరులు ఉన్నారు.